


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం | 01 జూలై 2025

పేజీలు 8


### మిగిలిపోయిన పొగాకును

# ప్రభుత్వమే కొనాలి

- రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపిన రైతు సంఘం నేతలు
- తక్షణమే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** మిగిలిపోయిన పొగాకు పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలుచేయాలని కోరుతూ సోమవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఏపి రైతు సంఘం ఆద్వర్యంలో పొగాకు రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓ వైపు సిఎం మరోవైపు వ్యవసాయ మంత్రి ఇప్పటికే రైతుల నుండి రూ. 2500 కోట్లకు పొగాకు కొనుగోలు చేశామని ప్రకటించిన ప్రకటనలో వాస్తవం లేదన్నారు. కర్నూలు జిల్లాలో ఒక్క రైతు వద్ద కూడా కొనలేదని ప్రభుత్వం అసత్య ప్రకటనలు చేస్తూ దిగజారిపోయిందన్నారు. రైతుల వద్ద మిగిలిపోయిన పొగాకు మొత్తాన్నిరాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు

మిగతా 2లో



కారుకు అడ్డంగా పడుకొని నిరసన తెలుపుతున్న రైతులు



రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు త్వరగా పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య అధికారులు, సిబ్బందితో మంత్రి టీజీ భరత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని గత సమావేశంలో నిర్వహించిన అంశాలను చర్చించి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌తో పాటు అధికారులను ఆయన ఆదేశించారు. ఆసుపత్రిలో విద్యుత్ సమస్య ఎక్కడా ఉండకూడదన్నారు.ఏఎంసి, గైనిక్ ఓటి, సూపర్ స్పెషాలిటీ ఓటిల్లో యూపిఎస్ కనెక్షన్లు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ఈ విషయంలో ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలక్ట్రికల్ పరికరాలన్నీ సిఎంసి కిందకు తీసుకురావాలన్నారు. తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు.

మిగతా 2లో

### ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు

# త్వరగా పరిష్కరించాలి



సమావేశంలో పాల్గొన్న అధికారులు

### వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని

# అడ్డగోలుగా చేశారు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పార్టీకి బుద్ధిచెప్పాలి..
- ముస్లింల హక్కులను చంద్రబాబు,పవన్‌లు కాలరాశారు..
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో చంద్రబాబు సర్కార్ విఫలం
- ఎన్నికల్లో కూటమి నేతలను ఓడించండి
- హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** బిజెపి ప్రభుత్వం దేశ పార్లమెంటులో అడ్డగోలుగా వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని సవరణలు చేశారని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీఅన్నారు. సోమవారం వక్ఫ్ బోర్డ్ బచావో పేరుతో కర్నూలు నగరంలోని ఎస్టిబిసి కళాశాలలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు

మిగతా 2లో



బహిరంగ సభలో మాట్లాడుతున్న హైదరాబాదు ఎంపి అసదుద్దీన్ ఓవైసీ

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించండి

- షాపుల యజమానులను కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందు కు సహకరించాలని.. షాపుల యజమానులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. మెడికల్ కాలేజీ బయట షాపులు ఉన్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. షాపుల నిర్వాహకులతో ఆయన మాట్లాడారు.

మిగతా 2లో



షాపుల యజమానులతో మాట్లాడుతున్న మంత్రి టిజి.భరత్

# బంగారు ఇప్పిస్తామని మోసం చేసిన ముఠా అరెస్టు

- డాక్టర్.రాజేంద్ర ప్రసాద్‌కు రూ.7 కోట్ల 32 లక్షలు టోకరా..
- 4 కార్లు,రూ.6లక్షల 40 వేలు నగదు,నకిలీ బంగారు బిస్కెట్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లా కావలికి చెందిన నలుగురు వ్యక్తులు విజయవాడకు చెందిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అనే వ్యక్తికి నకిలీ బంగారు ఇప్పిస్తామని రూ. 7 కోట్ల32లక్షలు మోసం చేసిన ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు

మిగతా 2లో



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ బాబు ప్రసాద్

### అప్పుల బాధ తాళలేక

# రైతు ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న రైతు గోపాల్ (ఫైల్ ఫోటో)

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని రామలింగయ్య పల్లె గ్రామానికి చెందిన బోయ అంగడి గోపాల్(49) అనే రైతు క్రిమి సంహారక మందు సేవించి సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. బోయ అంగడి గోపాల్ అనే రైతు తనకున్న 1.30 ఎకరాల భూమితో పాటు అదనంగా 5 ఎకరాలు భూమిని కౌలుకి తీసుకుని సాగు చేస్తూ పంటలు పండిస్తూ ఉండేవాడని,అయితే పంటలు సాగు కోసం ప్రైవేట్‌వ్యక్తుల వద్దచేసిన అప్పులు రూ. 8 లక్షలు,

మిగతా 2లో

సూర్య www.suryaa.com
మంగళవారం | 01 జూలై 2025

## ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు త్వరగా పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)

అవసరమైన అన్ని ప్రాంతాల్లో సిసికెమెరాలు పెట్టాలని ఆదేశించారు. సెక్యూరిటీ విషయంలో రాజీ పడొద్దని, పిజి హాస్టళ్ల వద్ద స్ట్రీట్ లైటింగ్, పెద్ద పెద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మను ఆదేశించారు. ఐ హాస్పిటల్‌లో ఫండ్స్ ఉన్న పరికరాలు కొనుగోలు చేసేందుకు అనుమతులు కావాలని ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్‌తో అనుమతులు తీసుకుంటామని తెలిపారు. నగరంలోని గడియారం ఆసుపత్రి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఇందుకోసం చిన్నపిల్లల వైద్యుడితో పాటు గైనికాలజిస్ట్‌ను ఆసుపత్రికి డిప్యూటేషన్‌పైనైనా అక్కడికి పంపాలని చెప్పారు. ఆసుపత్రిలో జంగిల్ మొత్తం క్లీన్ చేసేందుకు టైంలైన్ పెట్టుకొని పని పూర్తి చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రవీంద్రబాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, జిజిహెచ్ ఏఓ సింధూ సుబ్రమణ్యం, వైద్యులు పాల్గొన్నారు.

## మిగిలిపోయిన పొగాకును ప్రభుత్వమే కొనాలి

(మొదటి పేజి తరువాయి)



పోలీసులతో వాగ్వివాదానికి దిగిన రైతుసంఘం నేతలు

చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులతో అగ్రిమెంట్ చేసుకుని తీరా పంట చేతికి వచ్చాక మాట మార్చి కొనుగోలు చేయని కంపెనీలపై క్రిమినల్ కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు రైతులతో పాటు రైతు సంఘం నేతలు కలెక్టర్ రావాలంటూ రోడ్డెక్కి నిరసన తెలపడంతో ఒక్కసారిగా గంటకుపై ట్రాఫిక్ స్థంభించిపోయింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసన తెలుపుతున్న రైతులను జెసి వద్దకు తీసుకెళ్లి వినతిపత్రాన్ని ఇప్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల రైతు నాయకులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వ బ్యాంకులో రూ.30 వేలు కావడంతో వాటిని ఎలా తీర్చాలి అనే మనోవేదనకు గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన భార్య మద్దిలేటమ్మ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, ప్రభుత్వ గిరిజన సలహా కమిటీ మెంబర్ వెంకటపతి, మాజీ జెడ్పి కో ఆప్షన్ సభ్యులు నబి రసూల్ , టిడిపి నాయకులు మా భాష తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక సహాయాన్ని ఇప్పిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ విషయంపై జొన్నగిరి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించండి

(మొదటి పేజి తరువాయి)

ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు తక్కువగా ఉండ టం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. పలువురు మృతి చెందిన విషయా న్ని వారికి మంత్రి టి.జి భరత్ వివరించారు. ఈ షాపులు కోల్పోతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా షాపులు ఇస్తామని భరోసా ఇస్తున్న విషయాన్ని వివరించారు. 25 సంవత్సరాల పాటు నెలకు 300 రూపాయలు అద్దె చెల్లించేలా షాపులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కొన్నినెలలుగా ఈ విషయంపై తాను మాట్లాడుతున్నానని అయినప్పటికీ ఇంకా ఒప్పుకోకపోతే ఎలాగన్నారు. షాపులు కోల్పోయినా ప్రత్యామ్నాయం చూపుతున్నామని ఈ విషయంలో ఎలాంటి ఆందోళనవద్దని మంత్రి టి.జి భరత్ వారికి అర్థమయ్యేలా చెప్పారు. రోడ్డు విస్తీర్ణానికి సహకరించాలని ఆయన కోరారు.

## మత్తు పదార్థాల జోలికి వెళ్ళకండి..జీవితాలను నాశనం చేసుకోకండి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** నేటితరం యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండా, జీవితాలను నాశనం చేసుకోకుండా అద్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి చదువుకున్న పాఠశాల, కళాశాలకు, విద్యను అందించిన ఉపాద్యాయులు, అద్యాపకులకు, అందుకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు పుట్టిన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై అశోక్

ఊరికి మంచి గుర్తింపు తీసుకురావాలని వెల్దుర్తి ఎస్సై అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు మాదకద్రవ్యాలు, మద్యం వంటి మత్తుపదార్థాలు, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా, సైబర్ నేరాలపై ఎస్సై అశోక్ అవగాహన కల్పించారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని అడ్డగోలుగా చేశారు

(మొదటి పేజి తరువాయి)

ఆయన హాజరై ప్రసంగించారు.పార్లమెంటు లో చంద్రబాబు,నితిష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి బిజేపి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారని అన్నారు.చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం హక్కులను కాలరాసే ప్రయత్నాలు చేశారని స్పష్టంగా కనబడుతుంది అన్నారు.ఏపిలో వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేకించింది. సుప్రీంకోర్టు లో కేసు వేశారని గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు అపబ్దాలు ఆడుతున్నారని ప్రజలనుమోసం చేస్తూ మాయ మాటలు చెప్తున్నారని అన్నారు. చంద్రబాబు చెందిన హెరిటేజ్ లో మని కంపెనీ స్థలంలో ఇతరులు కబ్జా చేస్తే ఇస్తావా,రాబోయే కాలంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ను ఓడించాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగం కల్పించిన వక్ఫ్



సభకు హాజరైన ముస్లిం మైనార్టీ సోదరులు

చట్టాన్ని ఎలా మారుస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు అమరావతి జపం చేస్తున్నారు.ఎన్నికల ముందు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పార్టీకి బుద్ధి చెప్పాలి. కార్యక్రమంలో వైఎస్సార్సీపీకి చెందిన నాయకులు తో పాటు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## బంగారు ఇప్పిస్తామని మోసం చేసిన ముఠా అరెస్టు

(మొదటి పేజి తరువాయి)

తరలించినట్లు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డిఎస్పీ బాబు ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు త్రీటౌన్ సిఐ పి శేషయ్య ఈ నెల 18వ తేదీన విజయవాడకు చెందిన రాజేంద్రప్రసాద్‌ను నెల్లూరు జిల్లా కావలిలోని వెంగళరావు పేటకు చెందిన నలుగురు వ్యక్తులు నమ్మించి రూ.7కోట్ల 32లక్షలు నగదును బ్యాంకు ద్వారా తీసుకుని బంగారు ఇవ్వకుండ తిప్పుతుండ డంతో వారు పావని లాడ్జిలో ఉన్నారని తెలిసి అక్కడికి రాగా పోతురాజు రతన్ కుమార్, జశ్వంత్, వసంత్, విశ్వనాథ్, దేవరకొండ సుధీర్, పీటర్ పాల్, శివారెడ్డిలు చంపుతామని బెదిరించి బలవంతంగా రాజేంద్రప్రసాద్ వద్దనున్న రూ.50వేల నగదును తీసుకున్నాడని బాధితుడు అదేరోజు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న సిఐ పి శేషయ్య విచారణలో భాగంగా నెల్లూరు జిల్లాకు వెళ్లి ముద్దాయిలైన పోతురాజ్ రతన్ కుమార్, పాలకీర్తి జశ్వంత్, పోతురాజు శాంతి పవన్ కుమార్, కట్టా శ్రీకాంత్ అలియాస్ విశ్వనాథ్‌లను అదుపులోకి తీసుకునేందుకు వెళ్లగా పోలీసులు వస్తున్నారన్న సమాచారంతో వారు అక్కడి నుండి పరారయ్యారని వెంటనే సిఐ తన బృందంతో తహశీల్దార్ ఆఫీస్‌కు వెళ్లి విఆర్ఓ ద్వారా వారు పరారైన ఇంటిని తమ ఆధీనంలోకి తీసుకుని ఇంట్లో ఉన్న 2క్యాష్ కౌంటింగ్ మిషన్లు, 2 పోలీస్ లాఠీలు, సెల్‌ఫోన్లుతో పాటు 8పోలీస్ యూనిఫాంలు, 7ల్యాప్‌ట్యాప్‌లు, 2వాకీటాకీలు, రూ.200 నోట్ల కట్టలు రెండు(రూ.40వేలు), ఇంటి బయట నెంబర్ లేని బొలోరో వాహనం, రెండు ఇళ్లు కూడా రాజేంద్రప్రసాద్, మరి కొందరిని మోసం చేసి తీసుకున్న డబ్బుల ద్వారా నిర్మించుకున్నవని తెలిసిందన్నారు. వాటిని కూడా తహశీల్దార్ ద్వారా తమ ఆధీనంలోకి తీసుకుని రెండు ఇళ్లలో ఉన్న సాక్ష్యాలను రూపుమాపుతారని తెలిసి ఇళ్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. సోమవారం నలుగురు ముఠా సభ్యులు కర్నూలు నగరంలోని దేవనగర్ ఎంఎస్-9లాడ్జి రూం.221 లో ముద్దాయిలు ఉన్నారని తెలిసి సిఐ తన సిబ్బంది సహాయంతో లాడ్జికి వెళ్లి నెల్లూరు జిల్లా కావలిలోని వెంగలరావు నగర్‌కు చెందిన పోతురాజు రతన్ కుమార్, పాలకీర్తి జశ్వంత్, పోతురాజు శాంతి పవన్ కుమార్, కట్టా శ్రీకాంత్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 4చిన్న ఫోన్లు, 3 స్మార్ట్ ఫోన్లు, 16 చిన్న దొంగ బంగారు బిస్కెట్లు, 15 పెద్ద దొంగబంగారుబిస్కెట్లు, రూ. 6లక్షల నగదు, మూడు కార్లు, పెద్ద కత్తి, కర్రలు, పోలీస్ యూనిఫాంలు, వాకీటాకీలు పంచాయతీదారుల సమక్షంలో స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. మిగతా ముద్దాయిలైన



రికవరీ చేసిన నగదు బంగారు దృశ్యం



పట్టుబడ్డ కార్ల దృశ్యం



పట్టుబడ్డ కంప్యూటర్లు,కత్తులు

దేవరకొండ సుధీర్, పీటర్ పాల్, శివారెడ్డిలు పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగశేఖర్, ఎస్ఐ బాలనరసింహులు, క్రైం పార్టీ పోలీసులు వాసు, రాజశేఖర్, నాగేశ్వరరావు, చంద్రబాబునాయుడు, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కోసం భూములిచ్చిన రైతులను ఆదుకోవాలి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** కొలిమిగుండ్ల మండలం రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన రైతులను వెంటనే ఆదుకోవాలని నంద్యాల జిల్లా ఎఐటియుసి కార్యదర్శి పి. సుంకయ్య తెలిపారు. భూములిచ్చిన రైతులకు ఫించన్, నెల నెల ఫించన అలాగే ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తెలిపారు. గతంలో తహశీల్దార్ ద్వార పంటలు నష్టపోయిన రైతులను అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా వారు వేసిన పంటలను అంచనా వేసి వారికి పిర్యాదు ఇవ్వడం జరిగింది. ఆ ఫిర్యాదుకు రైతులు, సిపిఐ పార్టీ రైతు అనుబందం సంఘం నాయకులు రంగనాయుడు, రామాంజనేయులు, సుంకయ్య , సోమన్న, సుబ్బారెడ్డి, కొలిమిగుండ్ల తహశీల్దార్ చర్చలకు పిలిచినప్పుడు చర్చలలో రైతులకు న్యాయం జరగక విపలమైనప్పటికీ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ రైతులపైన నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నార ని ధర్నా కార్యక్రమం చేపట్టం జరిగింది. ఫ్యాక్టరీ యాజమాన్యం ఒక వారం రోజులు గడువు ఇవ్వండి మేము మీ సమస్యలను పరిష్కారిస్తామని హామి ఇవ్వడంతో ధర్నా కార్యక్రమం ఉపసంహరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్, నంద్యాల జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు బాబా ఫకృద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి లో రాతిదూలం పోటీలు ప్రారంభం

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని రాంపల్లి గ్రామం లో కాశిరెడ్డి నాయన స్వామి 20వ ఆరాధన సందర్భంగా సోమవారము జరిగిన రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీల ను టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు ప్రారంభించారు. మండల టిడిపి కన్వీనర్ తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన స్వామి 20వ ఆరాధన ఉత్సవాలు కు వచ్చిన భక్తులకు ,బంధువులకు వినోదం కలిగించేందుకు రాతి దూలం లాగుడు పోటీలు ను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో విజేతలైన మొదటి వృషబాల యజమానులకు రూ. 40 వేలు నగదును టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు అందజేశారు. అలాగే రెండవ బహుమతి రూ 30 వేల నగదును దబ్బల శీనయ్య, మూడో బహుమతి రూ 20వేలు నగదును చనుగొండ్ల రఫీ, నాలుగో బహుమతి రూ15 వేలు నగదును మద్దికేర రామాంజనేయులు, చిట్యాల రామాంజనేయులు, ఐదవ బహుమతి రూ 10వేల నగదును తాడూరు అరవ మధు, ఆరో బహుమతి రూ 5 వేలు నగదును కలచట్ల జయ కృష్ణ బహుమతుల్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఏకాశి జయన్న, వాల్మీకి యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏకాశి సూరన్న, సొసైటీ డైరెక్టర్ ఆర్. శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ హేమాద్రి ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 1 నుంచి గ్రామస్థాయి జన సురక్ష




జనసురక్ష తదితర పథకాలపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జూలై 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం గ్రామస్థాయి జనసురక్ష, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయి జన సురక్ష ద్వారా జూలై 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ, డీఎల్‌డిఓ, డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద వయోపరిమితి 18 నుంచి 70సంవత్సరాల లోపు వారు వార్షిక ప్రీమియం రూ.20లు చెల్లించాలన్నారు. ఇందుకు ప్రమాద బీమాగా రూ.2లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజనం కింద 18 నుంచి 50సంవత్సరాల లోపు వారు వార్షిక ప్రీమియం రూ.436 చెల్లిస్తే వారికి కూడా రెండులక్షల బీమా వర్తిస్తుందన్నారు. అటల్ పెన్షన్ యోజనలో భాగంగా నెలనెలా కొంత సొమ్మును బ్యాంకు ఖాతాలో జమ చేసు కున్న ఎడల 60సంవత్సరాల తరువాత పెన్షన్ రూపంలో ఖాతాదారునికి అందజేయడం జరుగుతుందన్నారు. 2014లో బ్యాంకులలో తెరిచిన జనధన్ ఖాతాలకు సంబంధించి 2026 జూన్ 30వ తేదీ లోగా రీ కేవైసి చేయించుకునేలా ఖాతాదారులకు అవగాహన కల్పించాలన్నారు. అందుకు ఆధార్‌కార్డు, ప్రస్తుత ఫోటో అందజేయాలన్నారు. అదే విధంగా డిజిటల్ లావాదేవీలపైన కూడా ఖాతాదారులకు సరైన అవగాహన కల్పించాలని ఎల్‌డిఎంను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, ఎల్‌డిఎం రవీంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాస్వామ్య విలువలను కాపాడిన యోధులను స్మరించుకోవాలి :** ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడిన యోధులను స్మరించుకొనేందుకు రాజ్యాంగ హత్య దినం జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రాజకుమారి అధ్యక్షతన స్వతంత్ర భారత చరిత్రలో అత్యవసర పరిస్థితి విధించి 50సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ హత్య దినం 2025పై కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా 1975 జూన్ 25న ఎమర్జెన్సీ విధించిన సమయంలో బాధిత కుటుంబ సభ్యుడు నంద్యాలకు చెందిన సత్యనారాయణ మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని వాటికి ప్రత్యక్ష సాక్షులు తమ కుటుంబమేనని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1975 జూన్ 25న ఎమర్జెన్సీ విధించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం ఆ రోజును రాజ్యాంగ హత్యాదినంగా ప్రకటించిందన్నారు. దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించి 2025 జూన్ 25 నాటికి 50సంవత్సరాలు నిండిన సందర్భంగా రాజ్యాంగం, దాని విలువలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

**జిల్లాలో డెంగ్యూ మాసోత్సవాలు :** జూలై 1 నుంచి డెంగ్యూ మాసోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూలై నెలలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలను నిర్వహించాలనిఆదేశించిందని ఇందుకు ప్రభుత్వం మూడు పద్ధతులను పాటించాలని సూచించిందన్నారు. డెంగ్యూను ఓడించడం,2047 విజన్ ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని డెంగ్యూ, మలేరియాలను నివారించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# అక్రమంగా పైప్‌లైన్ వేసుకున్న వారి పై చర్యలు తీసుకోరా..?

### – తహాశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన జరగని న్యాయం – బీజేపీ నాయకులు



గొల్లపల్లి బుగ్గ ఆలయ ఆవరణలో అక్రమంగా వేసిన బోరు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని జలదుర్గం గ్రామ పంచాయితీకి సంబంధించిన గొల్లపల్లిబుగ్గ శివాలయం ఆవరణలో తెలుగుదేశం పార్టీకి చెందిన మహేష్ ఖన్న అనే నాయకుడు ధౌర్జన్యంగా బోరు వేసి అక్కడి నుండి దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ దూరంలోని తన ఫ్యాక్టరీకి పైప్‌లైన్ వేసుకోవడం దుర్మార్గమైన చర్య అని బీజేపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు కేసి.మద్దిలేటి, ప్యాపిలి మండల బీజేపి అధ్యక్షులు కేబి.దామోదర్‌నాయుడులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు మహేష్‌ఖన్న అక్రమంగా ఏర్పాటు చేసుకున్న పైప్‌లైన్‌పై చర్యలు తీసుకోవాలని తహాశిల్దార్ భారతికి వినతిపత్రం సమర్పించినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సేవకులైన ఉద్యోగులు ఇలా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని వ్యంగస్త్రాలు సందించారు. దేవస్థానం నుండి అక్రమంగా వేసుకున్న పైప్‌లైన్‌పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

# కార్పెంటర్ల గృహాల కూల్చివేతను తక్షణమే ఆపాలి



ఆందోళన చేస్తున్న ఎస్‌డీపీఐ నాయకులు, బాధితులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లెలో కార్పెంటర్లకు చెందిన వందలాది కుటుంబాలు తమ శ్రమతో నిర్మించుకున్న గృహాలను కూటమి ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేయడం తక్షణమే ఆపాలని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ కలాం డిమాండ్ చేశారు. సోమవారం కార్పెంటర్లు నిర్మించుకున్న గృహాల కూల్చివేతను నిలిపి వేయాలని కోరుతూ నంద్యాల కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె కార్పెంటర్ అసోసియేషన్‌కు గత ప్రభుత్వం గృహాల నిర్మాణం కోసం భూమిని మంజూరు చేయడం జరిగిందని, అక్కడ కార్పెంటర్లు గృహాలను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేదలపై కక్షగట్టి వాగును వెడల్పు చేయాలనే సాకుతో పేద ప్రజల గృహాలను కూల్చేయాలని బుల్డోజర్లతో వచ్చి కొన్ని గృహాలను కూల్చి వేయడం జరిగిందని అన్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు కలగజేసుకొని గృహాల కూల్చివేతన నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎస్‌డీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీపీఐ నాయకులు మణిహారం హనీఫ్, కరీముల్లా, బనగానపల్లె కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చాంద్‌బాష, నాయకులు, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన గూడెంలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం



బస్సు వద్ద సంతోషం వ్యక్తం చేస్తున్న గిరిజనులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పెద్ద గుమ్మా డాపురం చెంచు గిరిజన గూడెంకు ఆర్టీసీ బస్సు రావడంతో ఆ గూడెంకు చెందిన గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ టీడీపీ నాయకుడు శివారెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, వీటీడీఏ ప్రసిండెంట్ పుడిచర్ల శంకరయ్యలు మాట్లాడుతూ ఆత్మకూరు డిపో మేనేజర్‌తో మాట్లాడగా దానికి స్పందించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. దీంతో ఆర్టీసీ వారు సోమవారం ఉదయం గిరిజన గూడెంకు బస్సు రావడంతో ఆ గూడెం వాసులు బస్సు వద్ద పూజలు చేసి ఆహ్వానించారు. దీంతో కొన్ని ఏళ్ళ నుంచి ఈ గూడెంకు బస్సు సౌకర్యం లేదని, ఇప్పుడు బస్సు రావడంతో సౌకర్యంగా ఉందని అన్నారు. గిరిజన విద్యా ర్థులను కూడా ఆర్టీసీ బస్సులోనే పాఠశాలలకు పంపను న్నట్లు వారు తెలిపారు. దీంతో గిరిజనులు సంబరాలు చేసు కున్నారు. తెలుగు అంకన్న, చిన్న భయ్యన్న, రాముడు, ముగెమ్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఫిల్టర్ చేసిన త్రాగునీటిని అందించాలి



కలుషిత నీటిని చూపుతున్న మహిళలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 43,44వ వార్డుల్లో ఇందిరానగర్, పివి నరసింహరావు నగర్, ఇలూరు నగర్, సీతారాం నగర్, ఎస్‌బిఐ కాలనీ, ఎల్‌ఐసి కాలనీ తదితర ప్రాంతాల్లో గత రెండ్రోజుల నుండి ఒండునీరు, కలుషిత నీరు వస్తున్నాయని కావున నీటిని ఫిల్టర్ చేసి ప్రజలకు అందించాలని సిపిఎం జిల్లా నాయకురాలు పి నిర్మల, నాయకులు టి రాముడు, గురు శేఖర్, శేషాద్రి, రాముడు, సుజాత, సావిత్రి, పర్వీన్, భారతిలు అన్నారు. సోమవారం కమీషనర్ రవీంద్రబాబుకు కుళాయిల ద్వారా వస్తున్న ఒండు నీటిని వాటర్ బాటిల్‌లో తీసుకెళ్లి చూపించి వివరించారు. వెంటనే కలుషిత నీటిని అరికట్టి ఫిల్టర్ చేసిన తాగునీటిని ప్రజలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలని ఎన్‌సిసిలెఫ్ట్ కల్నల్ బిఎస్ ప్రసాద్ సూచించారు. సోమవారం స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ బాష ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలు అంశంపై సదస్సు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వళన చేసిన అనంతరం గత రెండు రోజుల క్రితం నాయకత్వం ఎన్నికలలో ఎన్నికైన విద్యార్థులకు హౌస్ స్లాస్, బ్యాడ్జీలు బహుకరించారు. ఈ సందర్భంగా బిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ఉంటాయని వాటిని తరచూ బహిర్గతం చేస్తేనే విద్యార్థుల బలహీనతలు తెలుసుకోవచ్చని అన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యార్థుల మద్యనే పోటీతత్వం పెరిగిందని, తమ పిల్లలపై ప్రవర్తనపై తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని సూచించారు. నాయకత్వానికి జరిపిన మాక్ ఎలక్షన్స్‌లో స్కూల్ స్పెషల్ లీడర్ ఎన్నిక కొరకై హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్‌తో విభాగాల్లో సీనియర్, జూనియర్‌లకు అగ్ని త్రిషుల్, నాగ్, పృథ్వీ కేటగిరిలకు ఎన్నికైన విద్యార్థులతో తమ విధులు పట్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, సాఫ్ట్ స్కిల్ రీజినల్ కోఆర్డినేటర్ ప్రకాష్, ఎడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి పాల్గొన్నారు.

# తెలంగాణా రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించిన ఫార్మసీ విద్యార్థి



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** తెలం గాణా రాష్ట్ర పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ -2025 ఫలితాల్లో ఫార్మసీ విభాగంలో నంద్యాల జిల్లా పాణ్యం శాంతిరామ్ ఫార్మసీ కళాశాల విద్యార్థిని షేక్ అర్షియ కోనైన్ రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అధ్యాపకుల అంకితభావ బోధన, శాస్త్రీయ మార్గదర్శకత్వం, విద్యార్థినీ అర్షియా ప్రతిభతో ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఇది శాంతిరామ్ ఫార్మసీ కళాశాల విద్యా ప్రమాణాలకు ఒక గొప్ప గుర్తింపు అని పేర్కొన్నారు. విద్యార్థిని షేక్ అర్షియా కోనైన్ 100 మార్కులు సాధించి, 99.9868 శాతంతో తెలంగాణా రాష్ట్రంలో ఫార్మసీ విభాగంలో 1వ ర్యాంకు సాధించిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం శాంతిరాముడు, డైరెక్టర్ ఎం శివరాం, డీన్ డాక్టర్ అశోక్‌కుమార్, తదితర అధ్యాపక బృందం విద్యార్థినీని అభినందించారు.

# దోమ కాటు నుండి వచ్చే వ్యాధులను అరికట్టాలి : జెసి నవ్య



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** దోమ కాటు నుండి వచ్చే వ్యాధులను అధిక ట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలకి సంబంధించిన వాల్ పోస్టర్లను జెసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ నీటి నిల్వ ఎక్కడంటే అక్కడ ఉండడంతో వివిధ రకాల దోమలు పెరుగుతాయని, నీటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. కావున డెంగ్యూ వ్యాధి ప్రబలకుండ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పైప్‌లైన్ లీకేజీ సమస్యలు లేకుండ చూసుకోవాలని జెసి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోగాలను అమ్ముతున్న బాలాజీ క్యాంటీన్

- అపరిశుభ్రమైన పండ్లతో జ్యూస్
- ప్రజల ఆరోగ్యాల పరిస్థితి ఏంటి ?


క్యాంటీన్‌లో జ్యూస్, ఆహారం తినేందుకు వచ్చిన ప్రజలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రాయలసీమ నలుమూలల నుండి మెరుగైన వైద్య నిమిత్తం కోసం ఆసుపత్రిని ఆశ్రయిస్తుంటారు. అయితే హాస్పిటల్ రోగాన్ని తగ్గిస్తుంటే ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న బాలాజీ క్యాంటీన్ అందించే ఆహారం, జ్యూస్‌లతో ఆరోగ్యంగా ఉన్న ప్రజలు కూడా రోగాల బారిన పడుతున్నారు. ప్రజలకు, రోగులకు ఎంతో నాణ్యమైన ఆహారం అందించవలసిన ఇటువంటి క్యాంటీన్‌ల వలన రోగుల రోగం తగ్గడం పక్కనబెడితే ఆరోగ్యంగా ఉన్న వారు కూడా రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఆసుపత్రి ఆవరణలోని సెక్యూరిటీ ఆఫీస్‌కు ఎదురుగా ఉన్న బాలాజీ క్యాంటీన్ నందు జ్యూస్ కొరకు వచ్చిన ప్రజలకు చెడి కుళ్లిపోయిన, బొక్కలు పడ్డ పండ్లతో జ్యూస్‌ను అందిస్తున్నారు. పేరుకేమో ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు అందుబాటులో ఆహారాన్ని, అల్పాహారాన్ని అందిస్తున్నామనే నెపంతో వారి స్వలాభం కోసం ఆశించి ప్రజలకు నాణ్యత లేని ఆహారాన్ని అందిస్తున్నారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి పేషెంట్లకు అందుబాటులో ఉండవలసిన కుటుంబ సభ్యులు బయటకు వచ్చి నచ్చిన ఆహారాన్ని తెచ్చుకోవాలన్నా ఇబ్బంది కనుక ఆసుపత్రి ఆవరణలో ఉన్న క్యాంటీన్‌లకు తప్పక, మనసు ఒప్పక అపరిశుభ్రంగా ఉన్న ఆ హోటల్ నందు కొని తినడం వలన అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో ఈ క్యాంటీన్ నందు వైద్య విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది తినే పరిస్థితి లేకపోలేదు. ఇటువంటి క్యాంటీన్లపై ఆసుపత్రి సిబ్బంది పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమా, ఆసుపత్రికి వచ్చి ఈ సమస్యను ఎదుర్కొంటున్న ప్రజలు ఇటువంటి క్యాంటీన్‌లపై ఆసుపత్రి సూపరింటెండెంట్ చర్యలు తీసుకుని అపరిశుభ్రంగా ఉన్న ఈ క్యాంటీన్‌ను కొనసాగించకుండ రద్దు చేసి నాణ్యమైన ఆహారం అందించే వారికి కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.


బొక్కలు పడ్డ పండ్లు, శుభ్రత లేని పండ్ల జ్యూస్ అందిస్తున్న దృశ్యం

# పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం


పదవీ విరమణ పొందిన పోలీసులను సన్మానించిన దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో పనిచేసిన పోలీస్ సిబ్బంది పదవీ విరమణ పొందారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన డిపిఓ సూపరింటెండెంట్ ఎస్ భాగ్యలక్ష్మి, పత్తికొండ ఎస్ఐ ఎస్‌టి జమీర్, ఆదోని పిసిఆర్ ఎస్ఐ బి శ్రీరాములు, డిటిసి కర్నూలు ఎస్ఐ వెంకట రమణ, ఎఆర్ ఎస్ఐ బి శ్రీనివాసులు,ఎఆర్ ఎస్ఐ ఎం బందే నవాజ్, కర్నూలు పిసిఆర్ ఏఎస్ఐ పిఆర్ సులోచన రాణి, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ డి హుస్సేనయ్యలను శాలువా,పూలమాలతో సత్కరించి జ్ఞాపికలు అందచేశారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలంగా పోలీస్ శాఖలో పనిచేసిన పోలీస్ సిబ్బంది పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ తర్వాత వారి జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, ఏఆర్ డిఎస్పీ భాస్కర్‌రావు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు కేశవరెడ్డి, తేజమూర్తి, ఆర్ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజులు పాల్గొన్నారు.

# టీడీపీ ఇంఛార్జీని కలిసిన సహకార బ్యాంకు ఛైర్మెన్లు



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని సహాకార బ్యాంకు చైర్మన్‌గా కూటమి ప్రభుత్వం ఎంపిక చేసిన బ్యాంకు చైర్మన్ల మెంబర్లు టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సొసైటీ చైర్మన్లుగా ఎంపికైన వెంకటపతిరాజు, అయ్యన్న, మారెప్ప, రాధమ్మ, తలారి ఆంజనేయ, నరసప్ప, మెంబర్లు నరసింహా, నబీ, సోమనాథ్, లక్ష్మన్న, తదితరులు కలిశారు. ఈ సందర్బంగా టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, శాలువ కప్పి పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించినందుకు పార్టీ అధీష్టాన నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. ఈ అవకాశం కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించిన మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, ఉలిగయ్య, రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం మాపైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులు శ్రేయస్సు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, చిన్న సిద్దయ్య, అడివప్పగౌడ్, టిప్పుసుల్తాన్, డాక్టర్ రాజా నందు, మాలపల్లి, లక్ష్మన్న, రామకృష్ణారెడ్డి, సతీష్ నాయుడు, సురేష్ నాయుడు, రాకేష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి


వెంకటరమ్మను సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని బనగానపల్లె తహశీల్దార్ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారంనాడు బనగానపల్లె తహశీల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబ్‌ఆర్డినేట్‌గా పని చేస్తున్న వెంకటరమణమ్మ పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి బనగానపల్లె తహశీల్దార్ నారాయణ రెడ్డి, కోవెలకుంట్ల తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డి హాజరై వారిని శాల్వతో సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డి.టి శివరాం, ఎన్నికల డి.టి మంజుల, ఆర్.ఐ ప్రవీన్ నాయక్, మిట్టపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, వి.ఆర్.ఓలు శివరామయ్య, ప్రసాద్, సురేంద్ర బాబు, గోవిందప్ప, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కమలం కండువా పై .. కౌన్సిల్లో దుమారం..!

- దయాసాగర్ భాజాపాలో గెలిచారా..అని వైకాపా నిలదీత
- బి.విని వద్దు అనుకోడం .. కౌన్సిల్‌లో పొగడటమా..!!
- కూటమి అంటూ.. దయాసాగర్ మూడు కండువాలతో రమ్మన్న వైస్
- ప్రజా సమస్యలు గాలికి .. ఏడాదిగా దూషణల పర్వమే
- సమస్యలు తీరేదెలా అంటున్న సభ్యులు


రసాభసాను నిలపాలంటూన్న ఛైర్మెన్ రఘు


కౌన్సిల్‌లో మాట్లాడుతూన్న టీడీపీ కౌన్సిల్ రాందాస్ గౌడ్


మాట్లాడుతూన్న కౌన్సిలర్ దయాసాగర్

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరులో తెదేపాను వీడి ఇటీవల భాజాపా కండువా కప్పుకున్న గత నెల కౌన్సిల్ సమావేశం వరకు టిడిపి ఫ్లోర్ లీడర్ గా ఉన్న 21వ వార్డు కౌన్సిలర్ విజిఆర్ దయాసాగర్ సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి భాజాపా నాయకులు, కార్యకర్తలతో తరలివచ్చారు. కౌన్సిల్ హాల్ చైర్మన్ కెఎస్ రఘు అధ్యక్షతన జరిగిన సాధరణ సమావేశంలో 36 అంశాలకు సంబదించిన అజెండాను రెండు అంశాలు చదివేలోపే ఆమోదం తెలిపారు. అజెండాలోని 31వ అంశంపై ముందుగా వైసీపీ నుంచి మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ బీసీ స్మశాన వాటిక సమస్య గతంలో ఉన్న టీపీఓ ( టౌన్ ప్లానింగ్ అధికారి ) చేసిన తప్పిదాల కారణంగా ఆమోదం జరిగిదని, అయితే వైకాపా కన్వీనర్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఆ తప్పిదాన్ని సవరణ చేస్తూ స్మశాన వాటిక సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఇంతలో టీడీపీ కౌన్సిలర్ రాందాస్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర రెడ్డి చొరవతో బీసీ స్మశాన వాటిక స్థలం కబ్జాను కాపాడడం జరిగిందన్నారు. ఇంతలో తొలిసారిగా బాజాపా కండువా కప్పుకొని కౌన్సిల్‌కు వచ్చిన మాజీ టీడీపీ ఫ్లోర్ లీడర్ దయాసాగర్ స్మశానం అంశంపై తీర్మానం పెట్టడంలో కూటమి ఎమ్మెల్యే బి.వి పేరు లెవనెత్తుతుండగానే మున్సిపల్ వైస్ చైర్మన్ కలగజేసుకొని బి.విని వద్దుకొని పార్టీని వీడిన మీరు భాజాపా కండువా కప్పుకొని ఎలా కౌన్సిల్‌కు వస్తారంటూ ప్రశ్నించారు. కౌన్సిల్‌లో ఉంటే టీడీపీ లేదా వైసీపీ పార్టీల సింబల్‌పై గెలిచిన వారు ఉన్నారేగానీ మీరు ఏమైనా కమలం గుర్తుపై గెలిచారా అంటూ ఎద్దేవా చేశారు. ఇద్దరిపై మాటల వాగ్వివాదం తీవ్రస్థాయికి చేరింది. దాదాపు 10 నిమిషాల పాటు సమావేశం మారింది. ఈ కల్లోలంలో కౌన్సిల్‌కు హాజరు అయినటువంటి సభ్యులు వారి వారి వార్డుల సమస్యలు ఎలా చెప్పుకొవాలో అర్థం కాక తలలు పట్టుకున్నారు. ఇటువైస్ చైర్మన్ అటు కౌన్సిలర్ దయాసాగర్‌ల మధ్య రసాభసాగా మాటలు కొనసాగుతూనే ఉన్నాయి. కూటమి నాయకుడిగా అయితే దయాసాగర్ మూడు కండువాలు వేసేకొని రావాలన్నారు. ఇందుకు దయాసాగర్ స్మశాన వాటిన స్థలం విషయంలో కబ్జాదారుల 9 లక్షల నీ చేతులు తడిపితేనే నాడు కౌన్సిల్‌లో ఆమోదం చేశారని దుయ్యాబట్టారు. 9 లక్షలు తీసుకుని వుంటే నేడు తీర్మానాన్ని ఎందుకు సవరిస్తామని అందుకు వైస్ చైర్మన్ బదులు ఇచ్చారు. ఇలా రెచ్చిపోతూ మాట్లాడుతూన్న వారి మధ్య చైర్మన్ రఘు కలగజేసుకొని గొడవను నివారించే ప్రయత్నం చేశారు. చివరకు సహనం కొల్పోయిన ఆయన బెల్ కొట్టి సమావేశాన్ని ముగించేశారు.

★ సభ్యుల సమస్యలు వినరా.. టీపీపీ సభ్యులు

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నెలకు ఒక్కసారి సమస్యలు తెలుసుకొవడానికి ఏర్పాటు చేస్తారా.. లేక పాలక వర్గంలో వున్న వైసీపీ కౌన్సిలర్ల సమస్యలు ఒకటి వింటే సరిపోతుందా అంటూ టీడీపీ కౌన్సిలర్లు రాందాస్ గౌడ్, వాహీద్, జ్యోతి, ఇషాక్, అమానుల్లా, సరోజమ్మలు మండిపడ్డారు. సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో 1వ వార్డు కౌన్సిల్ నాగేశప్ప మినహా మరొక్కరి మైక్ ఇవ్వకుండా సమావేశం ముగించడం దారుణం అన్నారు. తల్లికి వందనం పథకంపై మాట్లాడే అవకాశం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావశేంలో కమీషనర్ గంగిరెడ్డి, డిఈ నీరజ, ఏఈలు శరత్ చంద్ర, మదన్, టీపీఓ రాజేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# భార్యను చంపిన భర్త అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

## – భార్య పై అనుమానంతోనే హత్య..



**మంత్రాలయం రూరల్,మేజర్ న్యూస్ :** అనుమానంతోనే భార్యను హతమార్చాడని, నింధితుడని అరెస్టు చేశామని సీఐ రామాంజులు పేర్కొన్నారు. సోమవారం సిఐ, ఎస్.ఐ శివాంజులు మాట్లాడుతూ, మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన బోయ హనుమంతు భార్య బోయ లక్ష్మిని అనుమానంతో గొడవ పడుతూ, శారీరకంగా, మానసికంగా వేధిస్తుండేవాడని తెలిపారు. మంచి పద్దతి కాదని కుమారులు నర్సిరెడ్డి, నరేంద్ర కుమార్తె మహాదేవి భార్య చెల్లెలు లక్ష్మి తెలిపిన ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదని వారు తెలిపినట్లు తెలియజేశారు. జూన్ 26న ఆయన తన భార్యతో గొడవ పడ్డాడు. కుమారులు సర్ది చెప్పారు. రాత్రి భార్యభర్తలు ఒకే గదిలో పడుకున్నారు. తెల్లవారుజామున 3గంటలకు మేడితోకతో భర్త భార్య తలపై కొట్టడంతో బలమైన గాయాలు తగిలాయి. భార్య మరణిస్తుందని తెలిసి భర్త పరారయ్యాడు. లక్ష్మిదేవి మృతి చెందడంతో గుడేకల్ గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. ఎస్.ఐ శివాంజులు కేసు నమోదు చేసి కేసు ధర్యాప్తు చేశారు. బోయ హనుమంతును మాధవరం నుంచి మంత్రాలయంకు వెళ్లే క్రాస్ రోడ్డులో అరెస్టు చేసినట్లు తెలిపారు. నింధితున్నే న్యాయస్థానంలో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించమని జడ్జి తెలపడంతో రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి-సబ్ కలెక్టర్



అర్జీలను స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

**ఆదోని, మేజర్ న్యూస్ :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తున్న అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీతగడువు లోగా పరిష్కరించాలన్నారు. ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలను నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలోని దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. గోనెగండ్ల మండలం, చిన్న మర్రివీడు గ్రామానికి చెందిన పి.రోజా తన భర్త అయిన రవి (మరణించిన) పేరుపై ఉన్న ఖాతా నెం.847లో నమోదైన ఎకరాల భూమిని తన పేరుపై ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని అర్జీ సమర్పించారు. నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన సంపోను సంపోను సంబంధించి తనకు ముగ్గురు కుమార్తెలు ఇద్దరు కూతుర్లు ఆదోని బాలికల పాఠశాల ఎస్సీ హాస్టల్ నందు చదువుతున్నారు. ప్రస్తుతం చిన్న కూతురు ప్రతిభ 5వ తరగతి ప్రవేశం కొరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల ప్రవేశం పరీక్ష రాయగా, ర్యాంకు 4990 వచ్చింది. హాస్టల్‌సీటు రాలేదు, మేము తరుచుగా వలసలకు వెళ్తుంటామని, పిల్లల చదువుకు ఆటంకం వస్తుంది. దయతో హాస్టలల్‌సీటు కేటాయించాలని అర్జీ సమర్పించుకున్నారు. ఆదోని డివిజన్ పరిధిలో చాలా సంవత్సరాలుగా జింకల బెడద ఎక్కువగా ఉందని, రైతులు వేసిన పంటలను నాశనం చేస్తున్నాయని, దయతో జింకల బెడద నుండి కాపాడాలని వాటి కొరకు జింకల ప్రత్యేకమైన పార్క్ ఏర్పాటు చేయాలని ఆం.ప్ర. రైతు సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మల్లయ్య, అయ్యప్ప అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, డిఎల్‌డిఓ బాలకృష్ణారెడ్డి, డిఎల్‌పిఓ తిమ్మక్క, ఆర్టీసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, ఆదోని డివిజన్ వ్యవసాయ శాఖ అధికారులు బాలవర్ధిరాజు, ఆర్డీఓ పరిపాలన అధికారిణి రమాదేవి, ఉప తహశీల్దార్ బాబు, పౌరసరఫరాల శాఖ ఉప తహశీల్దార్ రుద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ ఇంజనీర్ల సమస్యలకు పరిషారానికి కృషి చేస్తా

**- నూతన అధ్యక్షులుగా సతార్ల సైఫూల్లా**




లైసెన్స్ ఇంజనీర్లు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్‌న్యూస్ :** లైసెన్స్ ఇంజనీర్ల సమస్యలకు పరిష్కారం కృషి చేస్తానని నూతనగా అధ్యక్షులుగా ఎన్నికైన సతార్ల సైఫూల్లా పేర్కొన్నారు. సోమవారం లైసెన్స్ పొందిన ఇంజనీర్లతో పాటు సర్వేర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షులుగా సైఫూల్లాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్డ్ వృత్తిపరులు, హక్కుల పరిరక్షల గుర్తింపు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లైసెన్స్ ఇంజనీర్లు శివరాజ్ గౌడ్, రాము, దేవేంద్ర ప్రసాద్, జాకీర్ హుసేన్, జగదీష్, రంగస్వామి, ఆదెన్న, ముస్తాక్ అహ్మద్, రఫీదుద్దీన్, షాలూ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం మల్లేశ్వర స్వామికి అభిషేకాలు



పూజలందుకున్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్లు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలంలోని బందార్లపల్లెలో వెలిసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వార్లకు సోమవారం గ్రామస్థులు అభిషేకాలు మరియు పూజలు నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమై నెలరోజులవుతున్నా వర్షాలు కురవకపోవడంతో గ్రామస్థులు సోమవారం శ్రీ మల్లేశ్వరస్వామికి 108 బిందెలతో అర్చకులు రవిస్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. వర్షాలు సకాలంలో కురవాలని ప్రాంతాలు సుభీక్షంగా ఉండాలని శ్రీ మల్లేశ్వరస్వామిని ప్రార్థిస్తూ పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పాంచామృతాభిషేకము తదితర పూజలు నిర్వహించి శ్రీ భ్రమరాంబ దేవికి కుంకుమార్చనతో పూజలు నిర్వహించారు.



# థర్డ్ గ్రేడ్ ఉద్యోగులకు కౌన్సిలింగ్

**- కొనసాగుతున్న కౌన్సిలింగ్ ప్రక్రియ**



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం



కౌన్సిలింగ్‌కు హాజరైన థర్డ్‌గ్రేడ్ ఉద్యోలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** కర్నూలు నగరంలోని మెడికల్ కాలేజీ ఆడిటోరియం నందు థర్డ్ గ్రేడ్ ఉద్యోగులకు కౌన్సిలింగ్ ప్రక్రియను జిల్లా వైద్యాధికారి డాక్టర్ శాంతికళ నిర్వహిస్తున్నారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని థర్డ్‌గ్రేడ్ ఉద్యోగులైన మెంటలీ, విజువలీ, ట్రైబల్, స్పోజ్, మెడికల్, జనరల్ వారిలో కొందరు జిల్లా అధికారులను నిలదీసినట్లు సమాచారం. దాంతో సమాధానం చెప్పలేక కౌన్సిలింగ్ కొంతసేపు జరపకుండ వాయిదా వేసి జిల్లా వైద్యాధికారి వెళ్లిపోయినట్లు థర్డ్ గ్రేడ్ ఉద్యోగులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. సోమవారం ఉదయం నుండి జరిగిన కౌన్సిలింగ్ ప్రక్రియలో మెంటలీ, విజువలీ, ట్రైబల్, స్పోజ్, మెడికల్, జనరల్ విభాగాలకు గాను సాయంత్రం అయ్యేసరికి 225మందికి కౌన్సిలింగ్ జరిగినట్లు సమాచారం. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కొనసాగుతుందంటా అని కౌన్సిలింగ్‌కు వచ్చిన ఉద్యోగులు తెలిపారు.

## పారిశుధ్ద్యంపై ప్రత్యేక దృష్టి

**- అనుమతి లేని నిర్మాణాలపై నివేదికకు ఆదేశాలు - సాదాసీదాగా మున్సిపల్ సమావేశం**




మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాబున్నీసా



మాట్లాడుతున్న మహాబూబ్‌వలి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపాలిటీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కమీషనర్ శేషన్న అన్నారు. నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఛైర్‌పర్సన్ మాబున్నీసా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పారిశుధ్యంపై ప్రత్యేక చర్చ జరిగింది. ముందుగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ గతంలో తొలగించిన పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. నంద్యాల పట్టణంలో షిల్ట్ తొలగించేందుకు 60 మంది పారిశుధ్య కార్మికులను తాత్కాలిక ప్రాదిపదికన తీసుకునేందుకు కౌన్సిల్ ఆమోదించింది. కమీషనర్ శేషన్న మాట్లాడుతూ పారిశుధ్యాన్ని మెరుగు పరుస్తామని అన్నారు. విధులను నిర్వహించే వారిని తప్పకుండా తీసుకుంటామని, ఇందులో ఎవరి సిఫారస్‌లు లేదని అన్నారు. కాంట్రాక్టు పద్ధతిన నెల రోజులు తీసుకునేందుకు కౌన్సిల్ ఆమోదించడం శుభపరిణామని అన్నారు. పనులు చేపట్టే వారు విధుల్లో ఉంటారని, చేయని వారిని తొలగించడం జరుగుతుందని అన్నారు. ఈ సమయంలో దేవనగర్ కౌన్సిలర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ 34వ టీడీపీ కౌన్సిలర్ మహాబూబ్‌వలిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. వెంటనే మహాబూబ్‌వలి మాట్లాడుతూ ఒకరి వార్డుల్లో మరొకరు జోక్యం చేసుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. వైస్ ఛైర్మన్ పాంషావలి మాట్లాడుతూ కేవలం పద్మావతి నగర్‌లో షిల్ట్ తొలగిస్తామంటే కుదరదని, వర్షం వస్తే నంద్యాల పట్టణం వర్షపు నీటితో ముంచెత్తుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలో షిల్ట్ తొలగించాలని అన్నారు. కమీషనర్ శేషన్న మాట్లాడుతూ పద్మావతినగర్ కాల్వ చాలా పెద్దదని, రాబోయే రోజుల్లో వర్షం వస్తే రోడ్లపైకి నీరు వచ్చే ప్రమాదం ఉందని అందు కోసం షిల్ట్‌ను తొలగిస్తున్నామని, రాబోయే రోజుల్లో పట్టణమంతా తొలగిస్తామని అన్నారు. నంద్యాల పట్టణంలో అనుమతి లేని నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిపై నివేదిక సమర్పించాలని ఏసీపీ నరసింహా మూర్తిని ఆదేశించారు. నంద్యాల మున్సిపాలిటీ ఆదాయం గణనీయంగా తగ్గిందని వ్యాఖ్యానించారు. ఈ మధ్యనే బాధ్యతలు చేపట్టానని, రెండు నెలలు అవకాశం ఇస్తే మున్సిపాలిటీలో పారిశుధ్యాన్ని మెరుగు పరుస్తానని అన్నారు. అనంతరం అజెండా అంశాలను ఆమోదించారు.

## ఎంపీడీవో సుబ్రమణ్యం సేవలు అభినందనీయం

**- ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది**




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండల ప్రజల సమస్యలపై స్పందించి పరిష్కారానికి కృషి చేసి అన్ని వేళల అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించిన ఎంపిడిఓ సుబ్రమాణ్యం సేవలు అభినందనీయమని తహశీల్దార్ రత్నరాధిక, సిఐ రాము, మండల వ్యవసాయాధికారి, జడ్పిటిసి శంకర్ రెడ్డి, ఎంపిపి తిరుపాలమ్మ, ఏఓ సయ్యద్ ఉమ్మర్, సీనియర్ అసిస్టెంట్ కళ్యాణ్, ఇఓఆర్డి బాలునాయక్, పిఎస్‌లు ప్రభాకర్, రాజశేఖర్‌లు అన్నారు. సోమవారం ఎంపిడిఓ సుబ్రమాణ్యం పదవీ విరమణను పురస్కరించుకొని సభను ఏర్పాటు చేసి ఎంపిడిఓ దంపతులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పదని, ఎంపిడిఓ తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఎంపిడిఓగా ఆత్మకూరు ప్రజలకు ఎనలేని సేవలందించారని, ఆయన సేవలు అభినందనీయమని అన్నారు. మండల ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో అన్ని సమస్యలను పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేసి ప్రజల మన్ననలు పొందిన అధికారి సుబ్రమాణ్యం అని అన్నారు. విధి నిర్వహణలో ఖచ్చితత్వం, అంకితభావంతో పనిచేసి ఎంపిడిఓ వృత్తికే వన్యతె చ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన అధికారులు, సర్పంచ్‌లు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినధులు, నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

**- కమీషనర్ రవీంద్రబాబు**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని, ఒకవేళ జాప్యం జరుగుతుంటే దానికి కారణాలేంటో సంబంధిత అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి. మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యయుడికి సన్మానం


సయ్యద్ అబ్దుల్ అజీమ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవీరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సి. బెళగల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న సాయద్ అబ్దుల్ అజీమ్ సోమవారం పదవీరమణ పొందారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం పదవీరమణ కార్యక్రమం నిర్వహించి అయనను కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల మధ్య ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదిగా భావించి ఎంతో బాధ్యత యుతంగా నాయొక్క ఉపాధ్యాయ బాధ్యతను నిర్వర్తించాను. ఇందులోనాతోపాటు పనిచేసిన ప్రతిఒక్కరి సహాయ అహకారాలు మరువలేని అందుకు నేను కృతజ్ఞడను అని బాగోద్వేగం చెందారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారిణి జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, తదితర ఊధ్యాయులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన అసిస్టెంట్ మేనేజర్ సి.శ్రీదేవికి ఘన సన్మానం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** వెల్దుర్తి పట్టణంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ నందు అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ సోమవారం పదవీ విరమణ పొందిన సి.శ్రీదేవి దంపతులను బ్యాంక్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక బ్యాంక్ నందు సి. శ్రీదేవి, భర్త సి.భూషణ్‌గౌడ్ లను పూల మాల, శాలువాలతో బ్యాంక్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.రుషేంద్రబాబు, అసిస్టెంట్ మేనేజర్ ఏ.లింగన్న, ఆఫీస్ అసిస్టెంట్లు కె.నాగప్రదీప్, వై.ప్రశాంత్‌వర్ధన్,కల్లూరు, క్రిష్ణగిరి, గోవర్ధనగిరి, చిట్యాల బ్రాంచ్ మేనేజర్లు, బ్యాంక్ అధికారులు, వెల్దుర్తి బ్రాంచ్ సిబ్బంది, ఆయా గ్రామాల బ్రాంచ్ బీసిలు, ఖాతాదారులు పాల్గొన్నారు.


సి.శ్రీదేవి దంపతులను సన్మానించిన బ్యాంక్ అధికారులు, సిబ్బంది

## పదవీ విరమణ పొందిన గ్రంథాలయశాఖ అధికారి


బషీర్ అహ్మద్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలోని గ్రంథాలయశాఖ అధికారి జలాల్ బషీర్ అహ్మద్ సోమవారంనాడు పదవీ విరమణ గావించారు. గత 39 సంవత్సరాలుగా విశేష సేవలను అందించి గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్డాపడి పలువురు వక్తలు వాఖ్యనించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఎం. శ్రీరాములు మాట్లాడుతూ బషీర్ అహ్మద్ అత్యాధ్మికపరంగా మంచి బోధనలను కొనసాగిస్తూ తమ జీవితాన్ని భగవంతుని సేవలో కొనసాగాలని ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. బసీర్ అహ్మద్ దంపతులకు శాల్వ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వజ్రాల గోవింద రెడ్డి, విశ్రాంత గ్రంథాలయ అధికారి రాఘవ రెడ్డి, మధు, రవి, శ్రీధర్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** కల్లూరు మండలం, కొంగనపాడు బ్రిడ్జి దగ్గర బైక్‌ను కారు ఢీకొనడంతో వెల్దుర్తి మండలం, చెరుకులపాడు గ్రామానికి చెందిన బోయ మనోహర్ అక్కడికక్కడే మృతి చెందగా, రామకృష్ణకు తవ్రరక్తగాయాలు కావడంతో క్షతగాత్రున్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సోమవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి క్షతగాత్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్షతగాత్రునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. మృతి చెందిన మనోహర్ కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు కంగాటి శ్రీదేవమ్మ భరోసా కల్పించారు.


క్షతగాత్రుడిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

## ప్రజల హృదాయలలో నేర్వ చిన్న నరసింహారెడ్డి చెరగని అభిమానం

**శిరివెళ్ళ, మేజర్‌న్యూస్ :** నిరంతరం అభివృద్ధి కోసం పరితపించే ప్రజా నాయకుడు, కుల,మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా ప్రజల హృదయాల్లో చెరగని శ్వాశిత అభిమానాన్ని సంపాదించుకున్న జననేత శిరివెళ్ళ మండలం కామినేనిపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ నేర్వ చిన్న నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను జులై 1వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన అభిమానులు, కామినేనిపల్లె గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ సందర్భంగా కామినేనిపల్లె గ్రామ ప్రజలు, నేర్వ చిన్న నరసింహారెడ్డి అభిమానులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే ధ్యేయంగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామ ప్రజల్లో శాశ్వత అభిమానం పొందారని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం సొంత నిధులు సైతం ఖర్చు చేసిన ఘనత చిన్ననరసింహారెడ్డిదేనని ఈ సందర్భంగా గ్రామస్థులు కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రజలు ఆకాంక్షించారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు


శ్రీ వెంకటేశ్వర స్వామిని పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం

**గడివేముల మేజర్ న్యూస్ :** గడివేముల మండలంలోని బూజునూరు గ్రామ సమీపాన జె ఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు సోమవారం నాడు నిర్మించి ఆరు సంవత్సరములు ఏడవ సంవత్సరం సందర్భంగా బ్రహ్మోత్సవాలను జెఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు ఉదయం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం ఎనిమిది గంటలకు పుణ్యాహవాచనం, 9 గంటలకు వీధి ఉత్సవం, 10 గంటలకు అంకురార్పణం, ధ్వజరోహణం, 11:30 కు అభిషేకం, రెండున్నర గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం, సాయంత్రం నాలుగున్నర గంటలకు శాంతి హోమం, ఆరున్నర గంటలకు వీధి ఉత్సవం, రాత్రి 8 గంటలకు ధ్వజ అవరోహణం, రాత్రి 8:30 గంటలకు పూర్ణాహుతి, వేద ఆశీర్వచనం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలను ముగించారు. వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించటానికి చుట్టుపక్క గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వచ్చిన భక్తులకు జేఎస్డబ్ల్యూ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందించారు. జేఎస్డబ్ల్యు సిబ్బంది వినీత్‌కుమార్, హరి, భాస్కర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామిని టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, బిల్కల గూడూరు మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గిరిజన విద్యార్థుల చదువులను అడ్డుకుంటున్న కూటమి ప్రభుత్వం

### జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన జడ్పిటిసి



**తుగ్గలి,మేజర్ న్యూస్ :** గిరిజన విద్యార్థుల చదువులకు కూటమి ప్రభుత్వం ఆటంకలు కల్పిస్తుందని జెడ్పిటిసి పులికొండ నాయక్ జిల్లా జాయింట్ కలెక్టర్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పులికొండ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ గిరిజన మండలంగా ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన తుగ్గలి మండలంలో గిరిజన విద్యార్థుల చదువులకు ప్రభుత్వం ఆటంకాలు కల్పిస్తుందని ఆరోపించారు .మండలంలోని గుండాల తండా, జాపల తండా లోనే పాఠశాలలో ని 3,4,5 తరగతులను లక్ష్మీ తండా పాఠశాలకు విలీనం చేయడం ఏంటని ఆయన ఆవేదన చెందారు. అలాగే కింద చెరువు తాండ పాఠశాలలోనే 3,4,5, తరగతులను పైచెరువు తాండ పాఠశాలకు విలీనం చేయడం సరికాదన్నారు. అందువల్ల ప్రభుత్వం తక్షణమే విలీనం చేసే కార్యక్రమాన్ని విరమించుకుని యధావిధిగా తండాలలో అన్ని తరగతులు ఉండే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్నప్పుడు రాతన కొత్తూరు, రోల్లపాడు లలో పాఠశాలలను రద్దు చేయడంతో ఆ గ్రామాల్లో విద్యార్థులు చదువుకునేందుకు నేటికీ వేరే ప్రాంతాలకు వెళ్లి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. అందువల్ల గిరిజన విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని ఆయన జిల్లా అధికారులను కోరారు.

## వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదు

### కర్నూల్ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన ముస్లిం సోదరులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేసేంతవరకు తమ పోరాటం ఆగదని ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష, ఆవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్ ,తాలూకా కార్యదర్శి ఇస్మాయిల్ బేగ్ లు పేర్కొన్నారు.వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ సోమవారం కర్నూల్‌లోని ఎస్టిబిసి కళాశాల మైదానంలో ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి జేఏసీ నాయకులు, ఆవాజ్ కమిటీ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు , ముస్లిం సోదరులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టం వల్ల ముస్లిం సమాజానికి ఎంతో నష్టము వాటిల్లుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ తాలూకా నాయకులు ఖాద్రి, మసీవుల్లా, సద్దాం, అక్రమ్ హుస్సేన్, అఖిలభారత రజక సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఆమడాల రమణ, హ్యూమన్ రైట్స్ ఆళ్లగడ్డ తాలూకా సభ్యులు చాంద్ భాష, బైక్ మెకానిక్ నూర్ భాషా, మహమ్మద్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు.


కర్నూల్ కు వెళ్తున్న ముస్లిం సోదరులు

## దశాబ్దాలు గడుస్తున్నా తప్పని 'పాని' పట్టు యుద్ధాలు

**పార్టీలు మారుతున్నాయి కానీ.. నీటికష్టాలు తీరడంలేదు..**
**పది రోజులకోసారి కూడా త్రాగునీరు సరఫరా కావడంలేదు.**
**అధికారులకు సమాచారం ఇచ్చిన అలసత్వమే..**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో నివాసం ఉంటున్న గ్రామ ప్రజలకు దశాబ్దాలు గడిచిపోతున్నా, ఎన్నో పార్టీలు అధికారంలోకి వచ్చినా, మరెందరో పాలకులు మారుతున్నా మరియు అధికారులు సైతం వచ్చి బదిలీపై వెళ్తున్నా త్రాగునీటి సమస్యకు మాత్రం శాశ్వత పరిష్కారం చూపించడంలో పూర్తిగా విఫలం చెందుతూనే ఉన్నారని వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలు వాపోతున్నారు. గత వైయస్ఆర్‌సిపి హయాంలో క్రిష్ణగిరి రిజర్వాయర్ నుండి రూ.5కోట్ల నిధులతో వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీకి త్రాగునీటి సౌకర్యం కల్పించినా అధికారుల నిర్లక్ష్యం, ప్రస్తుత అధికార పార్టీ నేతల అలసత్వంతో ప్రజలకు త్రాగునీటి కష్టాలు తప్పడంలేదు. క్రిష్ణగిరి మండలం, తొగర్చేడు హంద్రీ నుండి గత తెలుగుదేశం ప్రభుత్వంలో వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయితీకి త్రాగునీటి వసతిని కల్పించిన అప్పటి డిప్యూటి సిఎం కేఈ.కృష్ణమూర్తి చొరవతో త్రాగునీరు ఏర్పాటు చేయడం జరిగింది. కాని అక్కడ విద్యుత్ సమస్య, మోటర్లు, పైపులు లీకేజి సమస్యలతో అరకొరగా వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయితీకి త్రాగునీరు రావడం జరుగుతుంది.

త్రాగునీటి కష్టాల నుండి ప్రజలను రక్షించాలని, నీటి సరఫరా నిత్యం సక్రమంగా చేయాలని మండల ఎంపిడిఓ, తహాశిల్దార్ పంచాయితీ కార్యదర్శి, వాటర్ వర్కర్స్‌కి ఫోన్ చేసి ప్రాదేయపడుతున్నా వారు సమాధానం ఇవ్వడంలేదని, వారి విధుల పట్ల వారు వ్యహరిస్తున్న తీరు, అలసత్వానికి వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ ప్రజలు త్రాగునీటి అవస్థలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీలోని 12, 13, 14, 15వ వార్డులలో త్రాగునీటి సమస్య ఉండడంతో మేజర్ గ్రామ పంచాయితీకి చెందిన మహిళలు గ్రామ పంచాయితీ కార్యాలయానికి వెళ్ళి మా కాలనీకి దాదాపు 15 రోజులకు పైగా త్రాగునీరు రావడంలేదని పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేసిన సందర్భాలు ఉన్నాయి. త్రాగునీటి సమస్య వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీలోని అన్ని వార్డులలో ఉందని, కాని ఇటు అధికారులు, అటు పాలకులు, అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని మహిళలు ఆరోపించారు.

కావున కాస్త జిల్లా కలెక్టర్ గారైన మా త్రాగునీటి అవస్థలను గుర్తించి, మా గ్రామంలో పర్యటించి, త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని వెల్దుర్తి మేజర్ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



# పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలి.. ఎంపీడీవో



**పాములపాడు మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్యం లోపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పారిశుద్ధం పనుల పై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు గ్రామాలలో చెత్త బండ్ల ద్వారా తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డుకు తరలించాలని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని రోడ్ల పై వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలిసిన బాధ్యత పంచాయతీ కార్యదర్శి సర్పంచులపైఉందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సువర్చల మాట్లాడుతూ వాటర్‌ట్యాంక్ దగ్గర ఉన్న చెత్త చదరని తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని 15 రోజులకు ఓసారి ట్యాంక్ శుభ్రం చేసి క్లోరి నేషన్ చేయాలని శుద్ధిచేసిన మంచినీరు అందించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

# నాణ్యమైన విద్యను విద్యార్థులకు బోధించాలి

**ఎయిడెడ్ పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ రమేష్**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు అధికశాతం ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో విద్యను అభ్యసించలేక ప్రభుత్వ పాఠశాలలో తమ విద్యాభ్యాసం చేస్తారని, కావున అటువంటి విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను భోదించి వారి బంగారు భవిష్యత్తుకు పునాధులు వేయాలని మండల విద్యాశాఖ అధికారి రమేష్ అన్నారు. పట్టణంలోని ఎస్సికాలనీలోని ఎయిడెడ్ పాఠశాలను సోమవారం ఎంఈఓ రమేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయురాలితో మాట్లాడుతూ విద్యా సంవత్సరానికి కేటాయించిన స్కూల్ యూనిఫామ్స్, బ్యాగులు, పుస్తకాలు వినియోగించుకోవాలన్నారు. గత విద్యా సంవత్సరానికి చెందిన యూనిఫామ్‌ను ధరించకూడదని, విద్యార్థినీ, విద్యార్థుల హజరు నమూనా రెగ్యులర్ గా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. విద్యార్థులు అధికంగా ఉన్నందున మరో ఉపాధ్యాయురాలిని



విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఎంఈఓ రమేష్

కేటాయించాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే మిడ్ డే మీల్స్‌ను విద్యార్థులకు సక్రమంగా రుచికరంగా వడ్డించాలని, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ పాటించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జీనియస్ గ్లోబల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా కొనసాగుతున్న జీనియస్ గ్లోబల్ స్కూల్ పై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పీడీఎస్ఈయూ నాయకుడు నరేంద్రగౌడ్, బీటీఎస్ఎఫ్ తాలుకా నాయకుడు సుధాకర్‌యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఎంఈవో1 రామాంజినేయులు, ఎంఈవో2 నీలకంఠకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయ కులు మాట్లాడుతూ పాఠశాలను పెట్రోల్ బంక్ పక్కనే ఏర్పాటు చేయడం, అలాగే ఆట స్థలం లేక పోవడం, స్వంతభవనాలు లేకుం



వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

డా రేకు షెడ్లలో పాఠశాల నడపడం అనుభవం అర్హత లేని టీచర్లను విద్యార్థుల బోధనలకుఏర్పాటు చేయడందారుణం అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అధికఫీజులు వసూళ్లు చేస్తున్నారని వారు ఆరోపించారు. పెట్రోల్ బంక్ పక్కనే ఏర్పాటు చేయడం వల్ల ఏదేని అగ్నిప్రమాదం జరిగితే బాధ్యత ఏవరిది అని వారు ప్రశ్నించారు. అనుమతిలేని బస్సులు, ట్యాక్సిలలో పిల్లలను తోలుతున్నారని వారు అన్నారు. కావున విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలను సీజ్ చేసి యాజమాన్యం పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించిన ఎంఈవో విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేధిక అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘల నాయకులు శ్రీ నివాసులు, శరత్, ఇలియాస్ పాల్గొన్నారు.

# పుర సమస్యలన్నీంటికి .. సమ్మె పోటు

**★పురపానలలో సమస్యల జడి**
**★వీధిలైట్లు, త్రాగునీరు ప్రజావ్యవస్థ అస్తవ్యస్థం**
**★54 రోజులుగా పుర ప్రజలకు తప్పని ఇక్కట్లు**
**★న్యాయమైన డిమాండ్లు కోరుతూ కార్మికులు**
**★ ఇంజనీరింగ్ వర్కర్లుకు " రెండవ సారియేనా "**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఒక్కరోజు కాదు.. రెండు రోజులు కాదు.. పోనీలే మూడు రోజులు అనుకుందామ సర్దుకుపోవడానికి ఏకంగా 55 రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు న్యాయమైన డిమాండ్‌లతో సమ్మె బాటకు దిగి.. దీంతో ఒక ఎమ్మిగనూరు పట్టణం కాదుకదా రాష్ట్రం మొత్తం మున్సిపల్ పురంలు సమస్యల సుడిగుండంలో ఇరుక్కున్నాయి.. ప్రజలకు తాగునీటి కష్టాలు, వీదిలైట్లు వెలుగక చీకటి దారులలో కారుమబ్బుల మత్య నడక ఇలా కంప్యూటర్ ఇంజనీర్లు నుండి అత్యవసర సేవలు నిలిచి సతమతం అవున్నారు. పట్టణ ప్రజలు.. ఇంజనీరింగ్ ఔట్‌కార్మికుల సమ్మెపోటు.. పట్టణ ప్రజలకు ఇక్కట్లు తప్పనట్టు ఇప్పుడు ఇప్పుడే కనిపించడంలేదు.. 54 రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు ముందుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచింది.. ఈ కారణంగా పురంలో వీదిలైట్లు వెలగవు చిమ్మచీకటిలో రాత్రి వేళల్లో కాలు రోడ్డుపై పెట్టాలంటే విషపురుగుల భయం తప్పడంలేదు. ప్రదాన రహదారులు మినహా శివారు కాలనీల్లో వీదిలైట్లు వెలుగక 55 రోజులు గడిచిపోయ్యాయి. కారుచీకట్లో మహిళల బయలకు రావాలంటే ఆందోళన చెందుతున్నారు. ఇక తాగునీటి అవసరాలు తీరడం లేదు వృద్ధి చేసిన నీరు అందక పట్టణంలో జనాలకుఅనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.. తుంగభద్ర దిగువకాలువ నీరు అందక ఎస్ఎస్ ట్యాంకులనీరు సక్రమంగా వృద్ధి చెయ్యక హెపటైటిస్ బి సోకే ప్రమాదంలో పుర ప్రజలు ఉన్నారు. అంతే కాక కంప్యూటర ఇంజనీర్లు సమ్మెలో ఉన్న కారణంగా సాంకేతికంగా ఉన్న సమస్యలు ఎక్కడికి అక్కడే తిష్ట వేశాయి .. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రజల బాగోగులు పట్టనట్టు కూలమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వైకాపా నాయకులు విమర్శిస్తున్నారు. ఇటీవలనే ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక , తనయుడు వైకాపా రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఇంజనీరింగ్ కార్మికుల డిమాడ్లు ప్రభుత్వ తీర్చాలని డిమాండ్ చేస్తు సమ్మెకు మద్దతుగా నిలిచారు. ఇలా ప్రభుత్వ వైకరి కొనసాగితే ఎమ్మిగనూరులో సమ్మెలో ఉన్న 70 మంది కార్మికులతో కలెక్టరే ట్ ముట్టడికి వెనకాడం అని వెల్లడించారు. ఈ తతంగం మరో నాలుగు , ఐదు రోజుల గడువులో చేపడతాం అన్నారు. కనీసవేతనం, ఆరోగ్య సమస్యలు తీర్చడం, సంక్షమ పథకాలకు అర్హుత కల్పించడం అనేవి చాలా చిన్న కోరికలే కదా వాటిని తీరుస్తామని ఓ సారి మభ్యపెట్టారు. మరోమారు వారిని రోడ్డున పాడేసి కూర్చున్నారని విమర్శించారు. ఆకలితో ఉన్న వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ఒక ' సారీ ' చెప్పేసిన పాలకులు రెండవ ' సారీ ' కూడా చెప్పేస్తారనే ఆదోళన లేకపోలేదు..



ఇటీవల బుట్టా రేణుక సంఘీబావం తెలిపిన దృష్యం (ఫైల్)

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను కలిసిన ఎంపీడీవో



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు సన్మానం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలానికి నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన నూర్జహాన్ సోమవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎంపీడీవో నూర్జహాన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆళ్లగడ్డ మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఎంపీడీవోతో అన్నారు.

## జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ చూపారు. ఈనెల జూన్ 29వ తారీఖున గెలివి స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ



కనపరిచి మెడల్స్ మరియు బహుమ తులు గెలుచుకున్నారు. అండర్ 11 విభాగంలో కార్తికేయ మొదటి స్థానం, అండర్ 9 విభాగంలో నిర్వాన్ మొదటి స్థానం, అయాన్ష మూడవ స్థానం, అండర్ 8 విభాగంలో రిషాన్ రెడ్డి మూడవ స్థానం, బాలికల విభాగంలో అండర్ 9 విభాగంలో నిత్యశ్రీ రెండవ స్థానం, అనన్య మూడవ స్థానం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కోటి నాగేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.

## జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు పబ్బతి తన్మయి ఎంపిక



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** విజయవాడలోని మున్సిపల్ స్టేడియంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని పబ్బతి తన్మయి శ్రేయ రజత పతకాన్ని సాధించింది. జూలై నెలలో 5,6 ,7 తేదీలలో మహారాష్ట్రలో నాసిక్‌లో జరిగే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలలో తన్మయి శ్రేయ పాల్గొంటుంది .తన్మయి శ్రేయ ప్రముఖ బిల్డర్, ఆర్యవైశ్య నాయకుడు, పివివి గ్రూప్ ఛైర్మెన్ పబ్బతి వేణు గోపాల్ కుమార్తె, ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు తన్మయిశ్రేయ కు అభినందనలు తెలిపారు.

## ఎంపీపీని కలిసిన సామజిక తనిఖీ బృందం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల ఎంపీపీ బొంతల మునెప్పను సోమవారం తమ ఛాంబర్లో సామాజిక తనిఖీ బృందం కలిశారు. ఈ సందర్భంగా వారు మండలంలోఉపాధి హామీపథకంలో చేసిన పనులు, చెలించిన వ్యయం, పండ్ల తోటలు వంటి వాటిపై సామా జిక తనిఖీ నిర్వహించనునారు. అందుకు సామజిక తనిఖీ



ఎంపీపీ బొంతల మునెప్పను కలిసిన సామాజిక తనిఖీ బృందం

సజావుగా సాగెందుకు మీవంతు సహాయ సహకారాలు అందించాలని తనిఖీ బృందం కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిఓ రామన్న, ఉపాధి హామీ సిబ్బంది, తనిఖీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో సిబ్బందికి గాయాలు.. తప్పిన ప్రమాదం



చికిత్స పొందుతున్న విద్యుత్ ఉద్యోగి దివాకర్

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమరి మండల పరిధిలోని ముత్యాలపాడు సబ్ స్టేషన్ పరి ధిలో విద్యుత్ ఉద్యోగిగా పనిచేస్తున్న గుజారి దివాకర్ విద్యుత్ ఘాతంతో గాయాలయ్యాయి. దీంతో ప్రమాదం తప్పింది. బాధితుడి వివరాల మేరకు దివాకర్ ముత్యాలపాడు పొలిమేరలోని బాబయ్య పొలంలో ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్ సర్క్యూట్ అయ్యి కిందపడ్డాడు. దీంతో స్పృహ తప్పిపోవడంతో హుటాహుటిన చాగలమర్రి క్రైస్తవ సహవాస వైద్యశాలకు తరలించారు. స్వల్ప గాయాలు కావడంతో హాస్పిటల్‌లో డాక్టర్ వైద్య చికిత్సలు చేసి ప్రమాదం నుంచి తప్పించారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:**

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని బనగానపల్లె తహశీల్దార్ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారంనాడు బనగానపల్లె తహశీల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబ్‌ఆర్డినేట్‌గా పని చేస్తున్న వెంకటరమణమ్మ పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి బనగానపల్లె తహశీల్దార్ నారాయణ రెడ్డి, కోవెలకుంట్ల తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డి హాజరై వారిని శాల్వతో సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డి.టి శివరాం, ఎన్నికల డి.టి మంజుల, ఆర్.ఐ ప్రవీన్ నాయక్, మిట్టపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, వి.ఆర్.ఓలు శివరామయ్య, ప్రసాద్, సురేంద్ర బాబు, గోవిందప్ప, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టసభల పై అవగాహన కల్పించడం అభినందనీయం

– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



మాట్లాడుతున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్


పాల్గొన్న మహిళా నాయకురాళ్లు, విద్యార్థులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు చిన్నతనం నుండే పార్లమెంట్‌లాంటి అత్యున్నత చట్టసభలపై అవగాహన కల్పించడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. దేశంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి 50సం॥లు పూర్తయిన సందర్భంగా బిజెపి మహిళా మోర్చ నాయకురాలు గీతామాధురి, నిర్మల కిషోర్‌ల ఆద్వర్యంలో సోమవారం నగర శివారులోని డాక్టర్ కెవీ సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాటాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని పార్లమెంట్ నడుపుతుందని వివరించారు. పార్లమెంట్‌లో దేశానికి అవసరమైన కీలక బిల్లులు ఆమోదించడంతో పాటు దేశ భవిష్యత్తునుద్దేశించి అంశాలను చర్చిస్తుందని ఎక్కడైనా పొరపాట్లు జరిగితే దానిని ఎదురించేందుకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఈ విషయాన్ని భావి భారత పౌరులైన విద్యార్థులు చిన్నతనం నుంచే తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య జరిగే ఆవేశపూరిత చర్చలపై ప్రజల్లో అపోహలు ఉన్నాయని వాటిని తొలగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికార పార్టీల మధ్య కేవలం విషయం పరంగా వాదనలు ఉంటాయని పార్లమెంట్ వాయిదా పడిన వెంటనే అందరు స్నేహితులుగా కలిసిమెలసి వెలుగుతారన్నారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ప్రతి బిల్లుపై కులంకశంగా చర్చ జరుగుతుందని చెప్పారు. పార్లమెంట్‌లో ప్రతి శాఖకు సంబంధించి స్టాండింగ్ కమిటీ ఉంటుందని తాను కూడా ఆరు శాఖల పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆయా శాఖలకు సంబంధించి పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలు పూర్తి స్థాయి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందచేస్తాయని తెలిపారు. మొక్క వంగనిదే మానైనా వంగదనే సామెతను గుర్తు చేస్తూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసర ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రామస్వామి, డాక్టర్ కెవి సుబ్బారెడ్డి, బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు గొందిపల్లె మాలతి, కార్పొరేటర్ పద్మలతా రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి


ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను నాణ్యతతో మెరగైన రీతిలో పరిష్కరించేలా బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్‌తో పాటు డీఆర్వో రామునాయక్ స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ దరఖాస్తులను ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా నిర్ణీత కాల పరిమితిలోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌కు కూడా వారికి అర్థమయ్యే రీతిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూలై 1 నుంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ సందర్భంగా తగిన మొత్తాన్ని బ్యాంకుల నుంచి ఉపసంహారణ చేసుకుని పెన్షన్ పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా వేదికలో 284మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి


ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసులు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజా ఫిర్యాదులలో కొన్ని కర్నూలుకు చెందిన ఇద్దరు వ్యక్తులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, వార్డెన్ ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ.6లోలు తీసుకుని మోసం చేశారని మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన రాజు, మునిస్వామిలు ఫిర్యాదు చేశారు. పూణేలో జిఈఈకెవై వర్క్స్ అసోసియేట్ ఇంజనీరింగ్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని, ఏడాదికి రూ.5లక్షల ప్యాకేజీ అని కడపకు చెందిన అశోక్ కుమార్ రూ.1లక్ష50వేలు తీసుకుని నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చి, బోర్డు మీటింగ్, ప్రాజెక్టు వర్క్ చేయించి, ట్రైనింగ్ ఇప్పించి మోసం చేశాడని కర్నూలులోని మాధవినగర్‌కు చెందిన చంద్రకళ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పిఎస్ డిఎస్పీ శ్రీనివాసాచారి, సిఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలి

– జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య


అర్జీలను స్వీకరిస్తున్న జెసి డా. నవ్య

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** అర్జీదారులు సంతృప్తి చెందేవిధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జెసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జెసి ఫిర్యాదుల పరిష్కారాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి నవ్య మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లాగిన్‌లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. అర్జీల ఆడిట్ పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్‌లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 8, కర్నూలు ఆర్డీఓ వద్ద 3, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి, కార్మిక శాఖ, ఐసిడిఎస్ పిడిల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్‌లో ఉన్నాయని వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్డియాలజీ విభాగంలో ఖాళీ కుర్చీలు దర్శనం

– వైద్యులు ఎక్కడ ?


వైద్యులు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు అందించాల్సిన వైద్యులు కనబడక వెనుతిరిగిపోతున్న ప్రజలు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పేద ప్రజలకు వైద్యసేవలందిస్తుందనే ఆశతో రాయలసీమ పరిధిలోని ప్రజలందరు మెరుగైన వైద్యం కోసం వచ్చే ప్రజలు కోకొల్లలు. అయితే ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. అయితే ఫ్యాన్లు మాత్రం ఫుల్ స్పీడ్‌తో తిరుగుతూనే ఉండడం గమనార్హం. సోమవారం కార్డియాలజీ డైలీ ఓపి నందు 12.30ని॥ల సమయంలోనే వైద్యులు లేక చాలామంది ప్రజలు వెనుతిరిగి వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రజలు వైద్యం కోసం చాలా దూరం నుండి ఎన్నో వ్యయప్రయాసాలు పడి వస్తే ప్రభుత్వ ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగంలో వైద్యులు లేకపోవడంతో తీవ్ర నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది. సంబంధిత వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తే వారే ప్రజల పట్ల దేవుళ్లు అనుకుంటారు. ఈ విషయంపై ఆలోచించి వైద్యులు వైద్యం అందించడం పట్ల నిర్లక్ష్యం వీడాలని వైద్యం కోసం వచ్చే ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ప్రజలకు ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండ నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు బహిరంగంగా కోరుతున్నారు.

## మాకు న్యాయం చేసేంత వరకు

# వక్ఫ్ భూముల వేలంపాట రద్దు చేయండి

- పీజేఆర్ఎస్‌లో జేసీ నవ్యకు విన్నవించిన రైతులు - పరిశీలించి న్యాయం చేయాలని మైనార్టీ అధికారులను ఆదేశించిన జేసీ

**కర్నూలు, మేజర్ న్యూస్ :** నందవరం మండలం, హాలహర్వి గ్రామంలోని అసురఖాన వక్ఫ్ భూములను వేలం పాటలో పాడి దక్కించుకుంటే వేరే వ్యక్తులు కోర్టుకు వెళ్ళడంతో తాము భూములు సాగు చేయలేక పోయామని, ఇప్పుడు హైకోర్టు కేసు కొట్టివేయడంతో భూములు సాగు చేసుకునేందుకు ఇవ్వకుండా వక్ఫ్ బోర్డు అధికారులు తిరిగి టెండర్ల కు పిలవడం విడ్డూరంగా ఉందని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు అధికారుల తీరును నిరసిస్తూ.. గ్రామ రైతులు యాపిలయ్య, గుంటెప్ప, కౌలుట్ల స్వామి, నాగరాజు, అసురఖాన ముతావల్లీలు ముల్లా ఖాసీం సాహెబ్, మహబూబ్ భాష, నజీర్ అహమ్మద్, అల్లాబకాష్‌లు సోమవారం జాయింట్ కలెక్టర్ నవ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... హాలహర్వి గ్రామంలో సర్వే నంబర్ 254, 534, 887 లో 85.83 ఎకరాల అసురఖాన కు చెందిన వక్ఫ్ భూమి ఉందన్నారు. ఈ భూములకు 2021 జూన్ 30న టెండర్లు పిలవగా గ్రామానికి చెందిన తాము రూ.5,71,000 ల గుత్త చెల్లించే విధంగా వేలం పాట పాడి దక్కించుకోవడం జరిగిందన్నారు. డబ్బులు కూడా డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. అయితే 2021 జూన్ 30 న గ్రామానికి చెందిన కొంత మంది హైకోర్టు ను ఆశ్రయించడంతో అధికారులు భూములను రైతుల కు సాగుకు ఇవ్వకుండా ఆపేశారన్నారు. దీనిపై వక్ఫ్ బోర్డు అధికారులు సవాల్ చేసి 2023లో కోర్టులో విజ యం సాధించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి తా ము భూములు సాగుకు ఇవ్వాలని పలుమార్లు వక్ఫ్ బోర్డు అధికారులను కలసి విన్నవించడం జరిగిందన్నా రు. కానీ అధికారుల నుంచి ఎలాంటి చలనం లేదన్నా రు. తమకు వక్ఫ్ భూములను సాగు కు ఇవ్వకపోగా, తాము చెల్లించిన డబ్బులను తిరిగి చెల్లించకుండా కొత్తగా 2025 జులై 2న వేలం పాటలు నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేయడం ఎంతవరకు ప్రశ్నించారు. అధికారుల మీద నమ్మకంతో రైతులు వేలంపాటలో పా ల్గొని ఎక్కువ మొత్తంలో గుత్తకు వేలం పాడుకుని, డబ్బు లు కూడా స్పాట్ లో చెల్లిస్తే.. రైతులకు భూములు సాగుకు ఇవ్వకుండా.. చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వ కుండా ఏకపక్షంగా మళ్ళీ వేలం పాటలకు ప్రకటన ఇ వ్వడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తాము పాడుకున్న వేలం పాట గురించి, తాము చెల్లించిన డబ్బుల సంగతి తేల్చే వరకు వేలం పాట నిలిపివేయాలని రైతులు జేసీని కోరారు. రైతులను మోసం చేస్తూ.. అధికారులను తప్పుదోవ పట్టిస్తూ.. వేలం పాటలు నిర్వహించేందుకు సిద్ధమైన వక్ఫ్ బోర్డు అధికారులపై కటిన చర్యలు తీసు కోవాలని, తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, తమకు న్యాయం చేయకుండా వేలం పాట నిర్వహిస్తే వేలం పాటను అడ్డుకుంటామని హెచ్చరించారు. అవసరం అయితే న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.